తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# అతలాకుతలం

## తగ్గిన వాన -తిరుమల ఘాట్‌లో జారిన బండరాళ్ళు

తిరుమల, డిసెంబర్ 1(ప్రభాతవార్త)ప్రతినిధి:



బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల తుఫాన్‌తో మూడురోజులుగా కురుస్తున్న జోరువర్షాలకు తిరుమలలో పూర్తిగా చలివాతావరణం నెలకొంది. రెండో ఘాట్‌లో కొండచరియలు జారిపడి, చెట్లు విరిగిపడ్డాయి. దీంతో ఘాట్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. వెంటనే సిబ్బంది తొలగించారు. ఆదివారం మధ్యాహ్నం నుండి వాన తగ్గుముఖం పట్టింది, చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి.

## పంద్యాలమడుగులో ఏనుగుల గుంపు హల్‌చల్

రామకుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని పంద్యాలమడుగు గ్రామ సమీపంలో శనివారం రాత్రి ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. తమిళనాడు అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏనుగులు గుంపుగా ప్రజలు భావిస్తున్నారు. శనివారం రాత్రి ఈ ఏనుగుల గుంపు లోకేష్ అనే రైతుకు చెందిన పది కొబ్బరి చెట్లను, స్వీట్‌కార్న్ పంటను ధ్వంసం చేశాయి. అలాగే హేమచంద్రారెడ్డి అనే రైతు సాగు చేస్తున్న దోసకాయల తోటను సైతం తొక్కేశాయి. సమాచారం అందుకున్న అటవీ అధికారులు ఆదివారం ఉదయం నుంచి ఏనుగులను లోతట్టు అటవీ ప్రాంతంలో తరిమేందుకు టపాకాయలు కాల్చుతూ చర్యలు చేపట్టారు. వర్షాలు పడుతున్న తరుణంలో మరలా ఏనుగులు ఏ క్షణాన ఏమూలనుంచి వచ్చి దాడులు చేస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా రైతులు ఎవరూ రాత్రిపూట పొలాల వద్దకు వెళ్లవద్దని అటవీ అధికారులు సూచించారు.

# పొంగిపొర్లుతున్న ప్రాజెక్టులు

## కాళంగి పరవళ్లు

### - వరద ముంపులో వట్రపాలెం



వరద ఉధృతితో కాళంగి నది, వట్రపాలెంలోకి చేరిన వరద నీరు

సూళ్లూరుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఫెంగల్ తుపాను ప్రభావంతో గత రెండురోజులు నుంచి కురిసిన భారీ వర్షాలకు సూళ్లూరుపేట ప్రాంతం అతలాకుతలమైంది. కాళంగి నది, పాముల కాలువ పొంగి ప్రవహించడంతో వరద నీరు లోతట్టు ప్రాంతమైన వట్రపాలెం, పక్కనే ఉన్న లేఅవుట్లను ముంచెత్తింది. శనివారం భారీ వర్షంతో కాళంగి గేట్లను ఎత్తేయడంతో వరద నీరు భారీగా కాళంగి నదికి చేరింది. దీంతో కాళంగి నది అనుసంధానమైన కాలువలైన నెర్రికాలువ, పుచ్చా కాలువ, దొండ కాలువ, మల్లి కాలువలు పొంగి ప్రవహించాయి. మంగళంపాడు వద్ద దొండ కాలువ, కోటపోలూరు వెళ్లే మార్గంలో పుచ్చ కాలువ, సుద్దమడుగుతాగేలి మార్గంలో మల్లి కాలువలు ప్రజల రాకపోకలను అడ్డుకున్నాయి. శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట మార్గంలో పెరిమిటిపాడు చెరువు పొంగి ప్రవహించడంతో ఆర్అండ్‌బి రోడ్డుపై నీళ్లు చేరాయి. తహశీల్దార్ ఎస్‌వి నరసింహారావు ఈ ప్రాంతానికి వెళ్లి జెసిబితో రోడ్డుపై తాత్కాలిక మరమ్మతులు చేయించి రాకపోకలను పునరుద్ధరించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య, తహశీల్దార్ నరసింహారావులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆదివారం కొంత వర్షం తెరపినివ్వడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఫెంగల్ తుపాను తీరం దాటినప్పటికీ సోమవారం వరకు ప్రభావం ఉంటుందని తుపాను హెచ్చరిక కేంద్రం సూచిస్తుండటంతో ప్రజలు భయపడుతున్నారు. సూళ్లూరుపేట పట్టణంలోని జిఎన్‌టి రోడ్డు ఈ భారీ వర్షాల పుణ్యమా అని అస్తవ్యస్తంగా మారిపోయింది. నడవాలంటే కూడా భయం కల్పించే విధంగా తయారయింది. మొత్తంమీద ఫెంగల్ తుపాను ప్రభావం ఈ ప్రాంతంలో వరి పంట వేసుకునే రైతులకు మేలు చేయగా, పడమటి పల్లెల్లో మిర్చి పంట వేసిన రైతులకు నష్టం చేకూర్చింది. ఈ వర్షంతో మండల పరిధిలోని చెరువులు, కాలువలకు సమృద్ధిగా నీరు చేరింది.

## పెంగల్ తుఫాను ప్రభావం: దెబ్బతిన్న చెరువులు



.జంగాల పల్లి కలుజు తెగిన దృశ్యం, ఎంఎం సి కండ్రిగ వద్ద కలుజు తెగి మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం



పొంగిపొర్లుతున్న సదాశివకోన ప్రాజెక్టు

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఫెంగల్ తుఫాను ప్రభావంతో రైతుల్లో నూతనోత్సహం చోటు చేసుకుంది. చిన్న చిన్న మైనర్‌ఇరిగేషన్ చెరువులు నిండి దెబ్బతిన్నట్లు సమాచారం అందింది. అయితే ఆదివారం ఉదయం అందిన సమాచారం మేరకు శ్రీకాళహస్తి మండలంలోని తొండనాడు చెరువు నిండి కలుజు పారుతుంది. కాగా ఏర్పేడు మండలంలోని సదాశివకోన ప్రాజెక్టు నిండి నీరు వృధాగా పోతుంది. ఇరిగేషన్ ఎస్ఇ నందగోపాల్ అందించిన సమాచారం మేరకు ఆరణియార్ ప్రాజెక్టుకు సంబంధించిన నీటిని మరో దారి గుండా మళ్ళిస్తున్నట్లు వివరించారు. కాగా జంగాల పల్లి వద్ద కలుజు కొట్టుకుపోయింది. ఎంఎంసి కండ్రిగకు సంబంధించిన చెరువు కలుజు దెబ్బతిని మరమ్మతులు చేస్తున్నారు. మాధమాల చెరువు కట్టపై చెట్టు పెరగటంతో కట్ట రెండుగా చీలిపోయింది. కట్టబాగా దెబ్బతిన్నదని వివరించారు. తులసీ కృష్ణాపురం వద్ద కంగినేని చెరువు దెబ్బతిన్నది. ఈ మేరకు తాత్కాలిక మరమ్మతులు చేసినట్లు వివరించారు. వర్షాలు బాగా తగ్గిన తరువాత శాశ్వత మరమ్మత్తులు చేపట్టాల్సి ఉందన్నారు. ఫెంగల్ తుఫానుతో చెరువుల్లో నీరు చేరుతుండటంతో ఐరైతుల్లో వ్యవసాయంపై ఆశలు చిగురిస్తున్నాయి.

## మల్లెమడుగు డ్యాంకు జలకళ.. 14 గేట్లు ఎత్తిన ఇరిగేషన్ అధికారులు...

రేణిగుంట డిసెంబర్1 ప్రభాతవార్త



రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ మల్లెమడుగు డ్యాం ఫంగల్ తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాల వల్ల జలకళ ను సంతరించుకుంది. డ్యాం నీటితో నిండుకుండలా మారింది. సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. రిజర్వాయర్ నీటిమట్టాన్ని డ్యామ్ స్థితిగతులను మల్లెమడుగు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ రాజు ఆదివారం పరిశీలించారు. రిజర్వాయర్ కు ఎగువ ప్రాంతాల నుండి 5350 క్యూసెక్కుల నీరు వస్తున్నడంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రమోళి, జూనియర్ ఇంజనీర్లు ముని శంకర్, రాజ, బాల పరంధాం,ప్రకాష్ తదితరులు డాం కు సంబంధించిన 14 గేట్లను రెండున్నర అడుగులు ఎత్తి 5800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్లు నీటిమట్టం 366 అడుగులు 0.181 నీరు ఉంది. వానలు తగ్గుముఖం పట్టడం వల్ల ఏలాంటి ప్రమాదాలకు అవకాశాలు లేదని ఇరిగేషన్ అధికారులు ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు. రేణిగుంట మండలం నందు అనేక ప్రాంతాల్లో తుఫాన్ బీభత్సం సృష్టించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నక్కల వాగు పొంగి ప్రవహిస్తోంది. అత్తుర్ వద్ద క్యాజువపై నీరు సుడులు తిరుగుతోంది. కూర్రకాలవ వద్ద కాలనీ లోకి వరద నీరు చేరుకొని కొన్ని ఇళ్ళను జలదిగ్బంధం చేశాయి. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తాసిల్దార్ సురేష్ బాబు మండలంలో విస్తృతంగా పర్యటించారు. కుర్రకాలవలు ప్రాంతంలో నేత మునిగిన ఇళ్లను, అత్తూరు వద్ద ఉన్న క్యాజువల్ పై ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ముఖ్యంగా ప్రతి పంచాయతీలో కార్యదర్శులు, వీఆర్వోలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు తుఫాను పరిస్థితులను సమీక్షిస్తూ సమాచారం ఇవ్వాలని సూచించారు.

## పొంగి ప్రవహిస్తున్న కైవల్యా నది

వెంకటగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షానికి వెంకటగిరి ప్రాంతంలోని కైవల్య వరద వచ్చింది. వెలుగొండ అడవుల్లో భారీగా వర్షం పడడంతో ఈ నది ప్రవహిస్తోంది. గొడ్డేరు వాగు కూడా వర్షానికి పొంగి ప్రవహిస్తోంది. రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వీధులన్నీ జలమయ మయ్యాయి. వర్షాలకు పనులు ఆగిపోయి కూలీలు ఇబ్బంది పడుతున్నారు. వర్షాలకు చేనేత కార్మికులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. విస్తారంగా వర్షాలు పడటంతో పంటలు సాగు చేసుకోవచ్చని రైతుల హర్షిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడుతున్నాయి.

## తుఫాన్‌దాడికి గడ్డివామికూలి పాడిఆవు..దూడమృతి.

పెద్దపంజాణి డిసెంబర్1 ప్రభాతవార్త :



ఫెంగల్‌తుఫాను కారణంగా గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలదాడికి ఓ గడ్డివాము నేలకూలడంతో కిందనేఉన్న పాడిఆవుతోపాటు లేగదూడ సైతం మృతిచెందిన సంఘటన మండలంలోని శివాడి గ్రామంలో చోటుచేసుకుంది. శివాడిగ్రామానికి చెందిన దళితరైతు టి.రవి వ్యవసాయం చేసుకుని జీవనంసాగించేవాడు. జీవనాధారంకోసం ఓ పాడిఆవుని సైతం పెంచుకుని దానిద్వారా వచ్చేఆధాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. శనివారం రాత్రి వర్షం కురుస్తుండటంతో పాడిఆవును దూడను ఇంటిసమీపంలోని గడ్డివాముకింద కట్టేసిఉంచాడు. అయితే శనివారం రాత్రి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షందెబ్బకు బాగాతడిసిన గడ్డివామి ఒక్కసారిగా కిందకుకూలింది. దీంతో పాడిఆవుతోపాటు లేగదూడ సైతం అక్కడికక్కడే మృతిచెందాయి. పాడిఆవు మృతితో దాదాపు లక్షరూపాయలుదాకా తనకు నష్టంవాటిల్లిందని బాధితరైతు రవి ఆవేధనవ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.

## పాతాళ బైరవితో పాడుపడిన బావిలో గాలింపు..!

### 15 గంటలుగా గాలిస్తున్న ఫలితం శూన్యం..!

గంగవరం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :



బావిలో గాలిస్తున్న అగ్నిమాపక సిబ్బంది, అదృశ్యమైన వ్యక్తి విజయేంద్ర (ఫైల్‌ఫోటో)

అసలే జడివాన..ఆపై ఈదురుగాలులు..గజగజ వణికించే ఫెంగల్ తుఫాన్‌లో దాదాపు 15 గంటలు పాటు పాడుబడ్డ బావిలో ఓ వ్యక్తి ఆచూకీ కోసం పాతాళభైరవితో గాలించినా ఫలితం శూన్యం.. గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ కథనం మేరకు వివరాలిలా..పెద్దపంజాణి మండలం కోగిలేరు పంచాయతీ పొట్టగానిపల్లె గ్రామానికి చెందిన గోపాల్ కుమారుడు విజయేంద్ర(45)అనే వ్యక్తి అదృశ్యమైనట్లు విజయేంద్ర కుటుంబ సభ్యులు పెద్దపంజాణి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడి పోలీసులు శనివారం మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం కల్లుపల్లె సమీపంలోని పలమనేరు, మదనపల్లె రహదారి పక్కన గ్రామానికి చెందిన ఓ రైతు పాడుబడ్డ బావి పక్కన గుర్తుతెలియని ద్విచక్రవాహనం ఉందని సమాచారం అందడంతో అక్కడికి వెళ్ళి పరిశీలించగా పొట్టగానిపల్లెకు చెందిన విజయేంద్రదిగా గుర్తించామన్నారు. విజయేంద్ర శనివారం ఆ బావి పక్కన తన ద్విచక్రవాహనాన్ని నిలిపి అక్కడే కూర్చొని మద్యం సేవించి మద్యం ఎక్కువైపోవడంతో అతను అక్కడే బావి పక్కన పడిపోయి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది పాతాళ బైరవితో ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోయింది. పాడుబడ్డ బావిలో దాదాపు 40అడుగుల నీళ్ళతో, చెత్తాచెదారంతో, కలుషితమై దుర్గంధంతో వస్తుండడంతో బావిలోకి ఎవరు దిగలేకపోయారు. చివరకు హిటాచి సహాయంతో బావి పక్కన ర్యాంపు చేసి బావిలోని కలుషిత నీరు, చెత్తాచెదారాన్ని తొలగించి తరువాత గాలించనున్నట్లు సిఐ పేర్కొన్నారు.

## రెండేళ్ళ తరువాత తిరుమలలో జలాశయాల గేట్లు ఎత్తివేత

### -భారీవరదలతో నిండిన జలాశయాలు



తిరుమల, డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:

బంగాళాఖాతంలో ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో మూడురోజులుగా కురుస్తున్న ఎడతెరపిలేని భారీ వర్షాలకు తిరుమలలోని రెండు జలాశయాల గేట్లు తెరచి నీటిని వదిలారు. ఎడతెరపిలేని భారీ వర్షాలతో ప్రధాన జలాశయాలు గోగర్భమ్‌డ్యామ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాలకు వరదనీరు చేరి నిండుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనమ్ డ్యామ్ గేట్లును తెరిచి నీటిని బయటకు వదలిపెట్టారు. ఇప్పటికే ముందుజాగ్రత్తగా పాపవినాశమ్ మార్గం, శ్రీవారిమెట్లుదారులు మూసివేశారు. భక్తులను అనుమతించడంల లేదు. ప్రజలను అప్రమత్తం చేశారు.

## నేడు ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలకు సెలవు- కలెక్టర్

చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ఫెంగాల్ తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తుండటంతో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఫెంగాల్ తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని, ప్రజలు సైతం వర్షాలకు అప్రమత్తంగా వుండాలని కోరారు.

## హనుమంత వాహనంపై అభయ హస్తంతో పద్మావతి దేవి

తిరుచానూరు, డిసెంబర్ 1, ప్రభాత వార్త:



హనుమంత వాహనంపై అభయహస్తంతో శ్రీ పద్మవతి దేవి భక్తులను అనుగ్రహించారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం రాత్రి హనుమంత వాహనంపై పట్టాభిరాముడి అలంకారంలో పద్మావతి అమ్మవారు అభయమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవర్లను వాహనం మండపంకు వేంచేపు చేసి సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం హనుమంత వాహనంపై కొలువుదీర్చారు. తరువాత తిరువీధులో దీపకాంతుల నడుమ అలివేలుమంగమ్మ భక్తులను అనుగ్రహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కళాకారులు భక్తులను అలరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నీరాజనాలతో అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు .పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, చలపతి, ఏవియస్ఓ సతీష్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా చెంచయ్యనాయుడు!?

శ్రీకాళహస్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ గిరి పగ్గాలు రంగినేని చెంచయ్యనాయుడుకే అని ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుగుదేశం పార్టీలో చర్చ జరుగుతుంది. అయితే సభ్యులెవరన్నది ఉత్కంఠత చోటు చేసుకుంది. మరో మూడు నాలుగు రోజుల్లో బోర్డు తుది రూపం దిద్దుకొని జివో విడుదల కావచ్చునని భావిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి పగ్గాలను తప్పకుండా తన సహచరుడు పార్టీ కోసం జైలు ఊచలు లెక్కపెట్టిన, పోలీసు కేసులతో పట్టణం వదలిపెట్టి వెళ్ళిన మాజీ శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడుకే ఇవ్వాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఇప్పటికే రెండు సార్లు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల ధర్మకర్తల మండళ్ళ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ పగ్గాలను రంగినేని చెంచయ్యనాయుడుకు అందించాలని కోరారు. శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్‌గా చెంచయ్యనాయుడు రెండేళ్ళ పాటు సమర్థవంతంగా పని చేసారని, పార్టీకి మంచిపేరు తెచ్చారన్నారు. మరో మూడు నాలుగురోజుల్లో శ్రీకాళహస్తీశ్వరాలయానికి కొత్త పాలకమండలి నియామకం జరుగుతుందనే ఊహాగానాలతో ఆశావహుల్లో ఉత్కంఠత పెరుగుతుంది.

### సభ్యుల జాబితానే ఆలస్యం:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన ధర్మకర్తల మండలి నియామకం కలగొలుపుగా ఉంటుంది. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, బిజెపి నాయకులు తమ వాటా మేరకు తమ అనుయాయుల పేర్లు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ తతంగంలో జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. అంతేకాక సభ్యులకు సంబంధించి చుట్టూ ఉన్న నియోజకవర్గాల నాయకులు కూడా తమకు కూడా అవకాశం కల్పించాలని కోరుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే జాప్యం జరుగుతున్నట్లు తెలుగుదేశం వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఏదీ ఏమైనా ధర్మకర్తల మండలి డిసెంబర్‌లోనే జరుగుతుందనే ఊహాగానాలు సాగుతున్నాయి.

## రేణిగుంట నుండి ముంబైకి ఇండిగో విమాన సర్వీసు...

### డైరెక్టర్ శ్రీనివాసరావు

రేణిగుంట డిసెంబర్1 ప్రభాతవార్త



రేణిగుంట (తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయం నుండి నేరుగా బొంబాయికి ఇండిగో విమాన సర్వీసును ప్రారంభించినట్లు ఎయిర్పోర్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి ఫలితంగా రేణిగుంట విమానాశ్రయం నుండి ముంబైకి ఇండిగో నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించిందని తెలిపారు. ఆదివారం రేణిగుంట(తిరుపతి) విమానాశ్రయం నుండి ప్రారంభించిన ఇండిగో విమానం నేరుగా ముంబయికి వెళ్తుందన్నారు. విమాన సర్వీసు ప్రారంభం వల్ల రేణిగుంట (తిరుపతి) విమానాశ్రయం విమానయాన రంగానికి కొత్త అధ్యాయానికి నాంది పలికిందన్నారు. ఫ్లైట్ నంబర్ 6ఈ532 ముంబై నుండి ఉదయం 05:30 గంటలకు బయలుదేరి ఉదయం 07:15 గంటలకు రేణిగుంట (తిరుపతి) విమానాశ్రయం చేరుకుంటుందనీ, అదే ఇండిగో విమానం ఫ్లైట్ నంబర్ తో 6ఈ533 రేణిగుంట ( తిరుపతి) నుండి ఉదయం 07:45 గంటలకు తిరుగు ప్రయాణమై 9.25 గం.లకు ముంబయికి చేరుకుంటుందని అన్నారు. ఈ విమాన సర్వీసు వారానికి ఏడు రోజులు అందుబాటులో ఉంటుందన్నారు. విమాన సర్వీస్ ప్రారంభంతో రేణిగుంట (తిరుపతి) మరో మెట్రో నగరంతో అనుసంధానం అయిందన్నారు. తద్వారా తిరుపతి విమానయాన రంగం మరో మైలురాయిని అధిగమించిందన్నారు. కార్యక్రమంలో విమానాశ్రయ సిఎస్ఓ రాజేంద్ర ప్రసాద్, విమానాశ్రయ అధికారులు, సిబ్బంది ఇండిగో ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు



**కుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కుప్పంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కార వేదిక కార్యక్రమంను ఈసోమవారం రద్దు చేసినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఫెంగల్ తుఫాను కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మరలా యధావిధిగా ఈనెల9వతేది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రమంత్రి సవితను కలసిన తెదేపా నేతలు

రామకుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితను రామకుప్పంకు చెందిన తెదేపా నేతలు పెనుగొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిసి యువతకు స్వయం ఉపాధి రుణాలు, రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. అలాగే బిసి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని మంత్రిని నేతలు కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. బిసిలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. మంత్రిని కలసిన వారిలో రాష్ట్ర నేత మునస్వామి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణానాయక్, నేతలు రామూర్తి, గిరిదాసు, హరి, పృథ్వీ, తిరుపతి, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

## పురాతన భవనంలో అంగన్వాడీ కేంద్రం.. అవస్థల్లో చిన్నారులు

వి.కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని జవునిపల్లి పంచాయతీ కోట నక్కన పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని పురాతన అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. గాలి,వెలుతురు లేని కనీస వసతులు లేని గదిలో పిల్లలు కూర్చోవాల్సిన దుస్థితి నెలకొంది. పురాతన భవనం పరిసర ప్రాంతాలు కూడా పిచ్చి మొక్కలతో నిండాయి. ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నూతన అంగన్వాడీ భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఓ వైపు చలి.. మరోవైపు వర్షం

– ఫెంగల్ తుఫానుతో స్థ ంభించిన జనజీవనం !!

కుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఫెంగల్ తుఫాను ప్రభావంతో జనజీవనం స్థంభిస్తోంది. గత రెండు రోజులుగా తుఫాన్ ఎఫెక్ట్తో కురుస్తున్న మోస్తరు వర్షాలతో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల ప్రజలు, చిరువ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ పక్క గజగజ వణికించే చలి మరో పక్క వర్షం పడుతుండడంతో ప్రజలు రహదారులపై వచ్చేందుకు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో కుప్పం పట్టణం సహా మండల కేంద్రాల్లో కూడా జనసంచారం పెద్దగా కన్పించలేదు. రోడ్ల పక్కన చిన్నపాటి దుకాణాలు నిర్వహించుకునే చిరువ్యాపారులు వ్యాపారాలు లేక ఇబ్బందులు పడ్డారు. సోమవారం సైతం ఫెంగల్ తుఫాను ప్రభావం ఉండనుందని సమాచారం.

## సంస్కృతం, పిడి అతిధి లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**వెంకటగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు)లో సంస్కృతం ,వ్యాయామ ఉపాధ్యాయులు అతిధి పద్ధతిలో పనిచేసేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శారద భాయ్ చౌదరి తెలిపారు. ఈనెల రెండో తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపల ఆసక్తి గల అభ్యర్థులు అర్హత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలు కోసం 8712625075 నంబర్ కోసం సంప్రదించాలని కోరారు.

## బాలాయపల్లి మండలంలో భారీ వర్షం

బాలాయపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

తుఫాను కారణంగా మండలంలో భారీగా వర్షం పడింది. మండలంలోని నిండలి గ్రామం వద్ద ఉన్న కైవల్యా నది కాజ్వే పై పొంగి ప్రవహించడంతో వాహనాలు రాకపోకలు స్తంభించాయి. కైవల్యా నది పొంగి ప్రవహించడంతో దగ్గవోలు, నిండలి, వాక్యం గ్రామాల వారికి ప్రధాన రహదారి గూడూరుతో రాకపోకల స్తంభించాయి. వెంకటగిరి నుండి దగ్గవోలు మీదుగా నడిచే ఆర్టీసీ బస్సును కడగుంట మీదుగా గూడూరుకు మళ్లించినట్లు ఆర్టిసి అధికారులు తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండడంతో ప్రజాజీవనం స్తంభించింది.

## చెరువుల్లో జలకళ

**కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కోట మండలంలో మూడురోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో కోట మండలంలోని 23 చెరువుల్లో జలకళ సంతరించుకుంది. గూడూరు డివిజన్లోని అతిపెద్ద చెరువైన పెన్నక్క చెరువుకు స్వర్ణముఖి నది నీటిని విడుదల చేశారు. దీంతో ఈ చెరువు ఆయకట్టు కింద 13 గ్రామాల రైతులు ఏటా వరిపంట సాగు చేస్తున్నారు. ప్రస్తుతం చెరువులు నిండు కుండల్లా ఉండటంతో ఆయకట్టు రైతులు వ్యవసాయ పనులు నిమగ్నమయ్యారు.

## నిప్పో వ్యవస్థాపకుడు పొట్టిపాటి ఓబుల్రెడ్డికి నివాళి

తడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త



తడలో పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేసిన పొట్టిపాటి ఓబుల్రెడ్డి 99వ జయంతిని ఆదివారం నిప్పో పరిశ్రమలో ఘనంగా జరుపుకున్నారు. 1970లలో నిప్పో స్థాపించడం వలన ఎందరికో ఉపాధి అవకాశాలు లభించాయని ఈ సందర్భంగా కంపెనీ సిఇఓ పవన్కుమార్, ప్లాంట్ హెడ్ నాగరాజు తెలిపారు. ఇక్కడ తయారవుతున్న అన్ని బ్యాటరీలు సామాన్యులకు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు, వారి పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో హెచ్ఆర్ హెడ్ రమేష్, క్వాలిటీ హెడ్ షణ్ముగమణి, ఎలక్ట్రికల్ హెడ్ శంకర్బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు కబడ్డీ జట్ల ఎంపిక

**చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** జిల్లాలో వర్షాలు కురుస్తున్న కారణంగా సదుంలో సోమవారం నిర్వహించాల్సిన కబడ్డీ స్త్రీ, పురుషుల సీనియర్ జట్ల ఎంపికలు మంగళవారంకు వాయిదా వేయడం జరిగిందని జిల్లా కబడ్డీ సంఘ కార్యదర్శి మమత, ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాల కోసం 94403 45455, 94400 05167 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

## రైతు కన్నీటి రోదన

– వర్షాలతో నేలకొరిగిన పంటలు



**పాలసముద్రం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** అకాల వర్షాలతో పంటకు భారీ నష్టం జరుగుతుండడంతో రైతు కన్నీటితో రోదిస్తున్నారు. ఫెంగల్ తుఫాను ప్రభావంతో పాలసముద్రం మండల పరిసరాల్లో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో పంటలు సాగు చేసిన రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. మరో వారం రోజుల్లో చేతికి అందాల్సిన వరి పంట మొత్తం వరాలకు పడిపోవడంతో రైతుల కళ్లల్లో కన్నీళ్ళు నిండిపోయాయి. రైతు చేతికి పంట అందే సమయంలో వర్షాలు పట్టుకోవడంతో భారీ నష్టం వాటిల్లింది. ఒక్క పాలసముద్రం మండల పరిధిలోనే సుమారు 40 లక్షల రూపాయల మేరకు పంట నష్టం జరిగే అవకాశం వుందని రైతులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. వర్షాలు నిలిచిన అనంతరం వ్యవసాయ శాఖ పంట నష్టం వివరాల కోసం రంగంలో దిగనుంది. ఈ మేరకు పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి రైతుకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంప నున్నారు. మండలంలోని కోదండరామాపురం పంచాయతీ కృష్ణమ్మగారికి చెందిన వరి పంట ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా నేలమట్టం అయ్యింది. వరి పంట మరో పదిహేను రోజుల్లో చేతికి వస్తుందనే సమయంలో భారీ వర్షాలు పట్టుకోవడంతో, ఆర్థికంగా నష్టపోవడంతో ఆ రైతు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. తనకు ఈ వర్షాలతో 2.50 లక్షల రూపాయల మేరకు పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు తన పంటను పరిశీలించి ప్రభుత్వం నుండి తనకు నష్టపరిహారం ఇప్పించాలని రైతు కోరుతున్నారు. మండల వ్యాప్తంగా రైతుల పరిస్థితి ఇదే తరహాలో వుండటంతో మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ పంట నష్టం జరిగిన రైతు తమ వివరాలను తనకు తెలియజేయాలని కోరారు.

## సురక్షితం కాని లైంగిక సంబంధాలతో ఎయిడ్స్ వ్యాప్తి

పాలసముద్రం, డిసెంబర్ 1 ప్రభాతవార్త



సురక్షితం కాని లైంగిక సంబంధాలతోనే హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి చెందుతుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని పాలసముద్రంలో ఆదివారం వైద్య, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితం అయిన ఈ వ్యాధి ప్రస్తుతం పట్టణాలు, నగరాలకు ఎక్కువగా విస్తరించిందన్నారు. రక్తమార్పిడి ద్వారా 5 శాతం వ్యక్తులకు ఈ వ్యాధి సోకుతున్నదన్నారు. ఎయిడ్స్ కట్టడికి ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జ్ఞానశేఖర్, సూపర్వైజర్ మురళి, స్టాఫ్నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాటిక్ ఆఫీసర్, ఎంఎల్హెచ్పిలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ గ్రీవెన్స్

**చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎస్పీ మణికంఠ చందోలు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా వచ్చి విన్నవించుకుంటే అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు సమస్య తీవ్రతను చెప్పి సత్వరం సమస్య పరిష్కారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను సత్వరం పరిశీలించి పరిష్కరించడానికి కలెక్టర్ సుమిత్కుమార్ సోమవారం కలెక్టరేట్లోని నూతన సమావేశభవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలను కలెక్టర్కు విన్నవించుకుని పరిష్కరించుకోవచ్చునని అలాగే నియోజకవర్గ, మండల స్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు విధిగా హాజరై ప్రజల నుండి సమస్యలు అర్జీలు స్వీకరించి వాటిని పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్కుమార్ ఆదేశించారు. అలాగే జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## పత్రకులస్తుల అభివృద్ధికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేయాలి

కుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న పట్ర కులస్తుల అభివృద్ధికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలకు పట్ర సంక్షేమ సంఘం నేతలు వినతిపత్రం అందజేశారు. పట్రకులస్తులను 2016సంలో ఎంబిసి విభాగంలో సిఎం చంద్రబాబునాయుడు చేర్చారన్నారు. ఈ నేపథ్యంలో పట్రకులస్తులఅభివృద్ధికి అన్ని కులాల రీతిలోనే కార్పోరేషన్ ఏర్పాటుచేయాలన్నారు. ఎన్నికల్లో తెదేపా గెలుపుకోసం పట్ర కులస్తులు అనేక కార్యక్రమాలు చేపట్టామని వారు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన వారు విషయాన్ని సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ల దృష్టికి తీసుకెళ్లి కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పట్ర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు, కుప్పం పట్ర సంక్షేమ సంఘం నేతలు చిట్టిబాబునాయుడు, మాజీ సర్పంచ్ యు.సంజీవ రాజులు నాయుడు,సంఘఅధ్యక్షుడుగోవిందరాజులునాయుడు,కార్యదర్శిరామచంద్రయ్యనాయుడుతదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజనులో టమోటాపంటకు భీమా సౌకర్యం

కుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

రబీ సీజనులో రైతులు సాగు చేస్తున్న టమోటా పంటకు భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా ఉద్యానవన అధికారి మధుసూధన్రెడ్డి ప్రకటనలో తెలిపారు. టమోటా పంట సాగు చేస్తున్న రైతులు ఎకరాకు రూ 1250ల ప్రీమియం ౦ చెల్లిస్తే రూ 25వేల పంట భీమాకు అర్హులవుతారన్నారు. భీమా ప్రీమియాన్ని ఈనెల 15వతేది లోగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. అక్టోబర్ 1 వతేది నుంచి పంటసాగు చేస్తున్న రైతులు భీమాసౌకర్యంకు అర్హులని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాలువలో పడి ఇద్దరు యువకులకు గాయాలు

**కుప్పంరూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త** కుప్పం పట్టణంలోని రాజుకాలువలను శుభ్రం చేసే యిదుకు మున్సిపల్ సిబ్బంది తవ్విన కాలువలో ద్విచక్రవాహనంతో వచ్చిన ఇద్దరు యువకులు పడి గాయపడ్డారు. స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద కాలువ శుభ్రం చేసేందుకు పనులు చేపట్టారు. అయితే ఆ మార్గంలో వాహనాలు వెళ్లేందుకు కుదరకపోయినా ఓ ఇద్దరు యువకులు టు వీలర్లో కాలువ దాటేందుకు వేసిన రాయిపై టువీలర్ నడిపి వర్షంలో అదుపు తప్పి కాలువలోపడ్డారు. ఇద్దరికి

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఘనంగా మహా సంప్రోక్షణ మండలాభిషేకం



**వెదురుకుప్పం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వేలసిన శ్రీకృష్ణ సమేత ధర్మరాజుల ఆలయంలో ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు ఘనంగా మహా సంప్రోక్షణ మండలాభిషేక పూజ నిర్వహించారు. ఆలయం శుద్ధి చేశారు. అనంతరం ఆలయ పురోహితులు గౌరీశంకర్ ఆధ్వర్యంలో గణపతి పూజ, మూలవర్లకు, ఉత్సవమూర్తులకు వివిధ అభిషేకాలు, వేదమంత్రాల నడుమ పూజ కార్యక్రమం చేపట్టారు.హోమం వేయించి మండల ఇత్యాధి పూజ కార్యక్రమాలు,హారతి ఇచ్చి,అమ్మవార్లకు, పంచపాండవులకు నైవేద్యం సమర్పించారు. భక్తులకు అన్న ప్రసాదా వితరణ చేశారు. దీంతో మహా సంప్రోక్షణ మండలాభిషేక కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణ రెడ్డి, కార్యనిర్వహకులు ఆజంనేయులు రెడ్డి, కృష్ణా రెడ్డి, నరసింహ రెడ్డి, జయరాం, ఆనంద రెడ్డి, జీవన్ బాబు, జయరామ రెడ్డి, ఉమాపతి రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఫెంగస్ తుఫానుతో అప్రమత్తంగా వుండాలి : తహశీల్దార్

చౌడేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా కురుస్తున్న ఫెంగస్ తుఫానుతో ప్రజలు అప్రమత్తంగా వుండాలని తహశీల్దార్ హనుమంతు కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానికంగా కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి రెవిన్యూ అధికారులు, సిబ్బంది అందుబాటులో వుండేలా చర్యలు తీసుకొన్నామన్నారు. తుఫాను కారణంగా ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలను సందర్శించామన్నారు. కాటిపేరి, కాగతి, దిగువపల్లి తదితర గ్రామాల్లో వరిపంట నేలకొరినట్లు రైతులు రెవిన్యూ అధికారుల దృష్టికితీసుకొచ్చారనీ,నివేదికలను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఆయన వివరించారు.

## నేలా కూలిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు

–అప్రమత్తమైన అధికారులు

చౌడేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ఫెంగస్ తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు నేలకూలాయి. పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరు వద్ద వ్యవసాయ పొలాల్లో అమర్చిన 2విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, 2స్తంభాలు, చారాలకు సమీపంలో 2స్తంభాలు, ఒక ట్రాన్స్ఫార్మర్ కూలిపోయాయి.ట్రాన్స్కోఎఇశశిధర్,అధికార, అప్రమత్తమై ఎలాంటి నష్టం వాటిళ్ళకుండా చర్యలు తీసుకొన్నారు.

## ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తం

– చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత

**చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**



ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వుంటూ నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదంతో ముందడుగు వేయాలని చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ(చుడా) ఛైర్పర్సన్ కఠారి హేమలత పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి గాంధీ విగ్రహం వరకు నర్సింగ్ విద్యార్థినిలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహించిన ర్యాలీని చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతిదేవిలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జడ్పీ సమావేశభవనంలో జరిగిన సమావేశంలో చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారు ఇబ్బంది పడుతుంటారని, ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారిని ఎవరైనా చులకనగా చూస్తే లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై క్షేత్ర స్థాయి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ఎయిడ్స్ వున్నట్లు తెలిస్తే గర్భవతులు పరీక్షలు చేయించుకోవాలని, ఒక వేళ తల్లికి వున్నట్లైతే పిల్లలకు వ్యాధి సోకకుండా చర్యలు తీసుకునే అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బిఎస్కె కో–ఆర్డినేటర్ డాక్టర్ శిరీష, అపోలో వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ దీపిక, డిబిసిఎస్ డాక్టర్ అర్పిత, డాక్టర్ శిరీష, డాక్టర్ లోకేష్, డాక్టర్ అనిల్, జిల్లా బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు, స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బంది, అపోలో వైద్యకళాశాల విద్యార్థులు, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా వర్షాలు

చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగాల్ తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు నమోదు అవుతున్నాయి. జిల్లాలోని నాలుగు మండలాల్లో ఆదివారం 10 సెంమీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యింది. జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలిలా వున్నాయి. నగరిలో అత్యధికంగా 13 సెంమీ, కార్వేటినగరం 11, నింద్ర 11, పాలసముద్రంలో 10 సెంమీ వర్షపాతం నమోదు అయ్యింది. అలాగే విజయపురం 9 సెంమీ, గుడిపాల 8, సోమల 8, ఎస్ఆర్పురం 7, రొంపిచెర్ల 6, పులిచెర్ల 6, పెనుమూరు 6, వెదురుకుప్పం 6, సదుంలో 6 సెంమీ వర్షపాతం నమోదు అయ్యింది. అలాగే చౌడేపల్లి 51 మిమీ, బంగారుపాళ్యం 49, చిత్తూరు రూరల్ 47, చిత్తూరు 46, గంగవరం 45, యాదమరి 45, పూతలపట్టు 42, పుంగనూరు 40, ఐరాల 40, తవణంపల్లి 39, పలమనేరు 36, రామకుప్పం 30, బైరెడ్డిపల్లి 28, పెద్దపంజాణి 28, వి.కోట 27, శాంతిపురం 26, కుప్పం 21, గుడిపల్లి మండలాల్లో 16మిమీ వర్షపాతం నమోదు అయ్యింది.

## త్వరలో వక్ఫ్బోర్డు ఏర్పాటు

– జిఓనెం.47ను ఉపసంహరించుకున్న ప్రభుత్వం

– రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్

**చిత్తూరు, నవంబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వక్ఫ్బోర్డు పాలన సజావుగా సాగడానికి, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం జిఓఎంఎస్నెం.47ను ఉపసంహరించుకుందని రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం నూతన వక్ఫ్బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం వక్ఫ్ నిబంధనలను ఉల్లంఘించి చేసిన వక్ఫ్బోర్డు నియామకాలు రాష్ట్రంలో అత్యంత వివాదం అయ్యాయన్నారు. జిఓఎంఎస్నెం.47కు వ్యతిరేకంగా కోర్టుల్లో సైతం పిటీషన్లు దాఖలు అయ్యాయన్నారు. ముస్లీం మైనార్టీల్లో ముఖ్యమైన సున్నీలు, షియాలకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వక్ఫ్బోర్డులో స్థానం లేకుండా చేసిందన్నారు. మాజీ ఎంపీలకు బోర్డులో స్థానం కల్పించాల్సి వున్నప్పటికీ వారిని సైతం గత ప్రభుత్వం విస్మరించిందన్నారు.

# తిరుపతి డివిజన్

## రక్తదానం ప్రాణదానంతో సమానం

తొట్టంబేడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త



రక్తదానం ప్రాణదానంతో సమానం అని యువతరం సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువతరం సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ తిరుపతి రూయా ఆస్పత్రి నందు రక్తనిధి నందు అందుబాటులో రక్తం తక్కువవడంతో రక్తం కావాల్సిన గర్భిణీస్త్రీలు, చిన్న పిల్లలు మొదలైన వాళ్ళు పలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పలువురు యువత రక్తదానం చేయడం వల్ల ప్రాణాలను కాపాడిని వారవుతారన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో యువతరం సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## బాలికలకు పౌష్టికాహారం అందించకపోతే చర్యలు తప్పవు



–బొజ్జల బృందమ్మ

తొట్టంబేడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని కాసాగార్డెన్లోని బాలికల వసతి గృహాన్ని ఎంఎల్ఏ సుధీర్రెడ్డి మాతృమూర్తి బొజ్జలబృందమ్మ ఆదివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. కళాశాల, పాఠశాలల్లో సుమారు 598మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఈసందర్భంగా బొజ్జలబృందమ్మ ప్రిన్సిపల్ డాక్టర్ సి.ప్రభావతమ్మతో మాట్లాడుతూ వసతిగృహంలో విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. కాగాపరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలన్నారు. గురుకుల పాఠశాలల్లో తల్లిదండ్రులను వదిలి విద్యకోసం వస్తుంటారని వారిని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలుతీసుకుంటామన్నారు. బాత్రూంలు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బొజ్జలబృందమ్మతో పాటు అధ్యాపకులు, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో కాజ్వేలపై నీటి ప్రవాహం

–మూడు గ్రామాల మధ్య ఆగిన రాకపోకలు , డ్రోన్ కెమెరాలతో చిత్రీకరణ కోతకు గురైన రోడ్లు , శ్రీకాళహస్తి ఆర్డీఓ పరిశీలన

నారాయణవనం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :



పెంగల్ తుఫాన్తో గత మూడురోజులుగా ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో జనజీవనం అస్థవ్యస్థంగా మారింది. అరుణానది ఉప్పొంగి ప్రవహించడంతో మండలంలోని తిరువట్యం, తుంబూరు, సముదాయం, పాలమంగళం కాజ్వేలపై నీటి ప్రవాహం కొనసాగుతున్నది. దీంతో గ్రామాల మధ్య రాకపోకలు ఆగిపోయింది. మండల తహశీల్దారు జయరాములు, ఎస్ఐ రాజశేఖర్లు తన సిబ్బందిని అప్రమత్తం చేసి రాకపోకలు జరగకుండా ముళ్ల కంపలను అడ్డ ంగా వేశారు. ఆదివారం ఉదయం 11గంటలకు శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్రెడ్డి కాజ్వేలపై నీటి ప్రవాహాన్ని డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వేంకటేశ్వర్కు సమాచారం అందించారు. ఈ కాజ్వేల ఎత్తు పెంచుతూ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపారు. పాలమంగళం ఉన్నత పాఠశాలలో వృక్షాలు నేలకొరిగింది. అలాగే భీమునిచెరువు గ్రామం నుంచి దిగువకనకపాలెం గ్రామంలోకి వెళ్లే రోడ్డుపై నీరు ప్రవహించడంతో రోడ్డు కోతకు గురైనది. దీంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు.

## ఎయిడ్స్ అవగాహనపై నవజీవన్ ఆర్గనైజేషన్కు ఉత్తమ సేవా అవార్డు

వెంకటగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



హెచ్.ఐ.వి, ఎయిడ్స్పై అవగాహన కార్యక్రమాలలో ఉత్తమ సేవలు అందించినందుకు , ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని యస్.వి. ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో నవజీవన్.సి.సిపి.యు ప్రాజెక్ట్ కు జిల్లాలో ఉత్తమ పి.యు అవార్డు ఇచ్చారు. ఈ అవార్డును డి.యమ్.హెచ్.వో డా.కె. శ్రీహరి మరియు డి.యల్.ఎ.టి.వో డా. శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కె.సహదేవయ్య, సి.సిపి.యు ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.విక్టోరియ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ కె. బాలాజి మరియు సిబ్బంది కవిత, మంజుల, నందిని, శ్రావణి, సాయి లక్ష్మి, ఐశ్వర్య, ఎస్తేరు రాణి, వెన్నెల పాల్గొన్నారు.

## జలదిగ్గంధంలో పాఠశాలలు-వసతిగృహాలు

నాయుడుపేట టౌన్, డిసంబరు 01 ప్రభాతవార్త;





నాయుడుపేట మండలంలో ఉన్న వసతిగృహాలు–పాఠశాలల ఆవర్ణంలోకి వర్షపునీరు చేరడంతో విద్యార్థులు జలదిగ్బంధంలో చిక్కుకొని తంటాలు పడుతున్నారు.పెంగల్ తుపాన్ ప్రభావంతో గతమూడు రోజుల నుండి కురుస్తున్న భారీవర్షాలకు నాయుడుపేట మండలంలోని లోతట్టుప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకొని అవస్థలు పడుతున్నారు.నాయుడుపేట పట్టణంలోని లోతువానిగుంటలో ఉన్న బిసిబాలుర–ఎస్సీ బాలికలు వసతిగృహాలు,పాఠశాలల ఆవర్ణంలోనికి వర్షపునీరు చేరడంతో విద్యార్థులు వసతిగృహం నుండి బయటకురాలేక ఇబ్బందులు పడుతున్నారు.నాయుడుపేట మండలంలో ఉన్న వసతిగృహాలు,ప్రభుత్వ పాఠశాలలు లోతట్టు ప్రాంతాల్లో ఉండటంతో చిన్నపాటి వర్షం వచ్చిన వర్షపునీరు పాఠశాలలు,వసతిగృహల ఆవర్ణంలోనికి చేరడంతో విద్యార్థులు తంటాలు పడుతున్నారు. ఈవిషయమై సంబందితశాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన పలితం లేదన్నారు.అదేవిధంగా నాయుడుపేట పట్టణం–మండలంలోని లోతట్టుప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఎస్సీ,ఎస్టీకాలనీల్లో ప్రజల నివాసాల్లోనికి వర్షపునీరు చేరడం,కాలనిఇళ్ళు లీకేజి కావడంతో ప్లాస్టిక్ పట్టలు కప్పుకొని జీవనం సాగిస్తున్నారు. ఎస్సీ,ఎస్టీకాలనిలు అబివృద్ధికి నోచుకోక లీకేజి కాలనీలో దుర్భరజీవనం సాగిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సీ,ఎస్టీకాలనీలను అబివృద్ధి చేయాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

## స్థానికులకు రేపు వెంకన్న దర్శనం

తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమల,తిరుపతి నగరం, రూరల్,చంద్రగిరి, రేణిగుంటమండలాల్లోని స్థానికులకు వేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం కల్పిస్తూ టిటిడి తీసుకున్న నిర్ణయంలో మార్గదర్శకాలు రూపొందించింది. సోమవారం వేకువజామున 3గంటల నుండి 5గంటల వరకు 2,500 దర్శన టోకెన్లు తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో, 500 టోకెన్లు తిరుమలలో జారీ చేస్తారు. ఈ టోకెన్లను అందుకోవడానికి స్థానికులు ఒరిజనల్ ఆధార్కార్డుతీసుకురావాలి. ఒకసారి దర్శనానికి వచ్చిన భక్తులు మళ్ళీ 90రోజులకే అవకాశం ఉంటుంది. ముందుగా వచ్చిన వారికి ముందు టోకెన్లు కేటాయిస్తారు. తిరుమలలో మంగళవారం 3వతేదీ ఉదయం పుట్పాత్ హాల్లోని క్యూలైన్లలో అనుమతినిస్తారు. భక్తులు ఒరిజనల్ ఆధార్కార్డు తీసుకురావాలి. ఒక ఉచిత లడ్డూ అందుకునే అవకాశం కల్పించారు.

# వర్షాలకు కుప్పకూలిన బోర్డులు,సెల్ టవర్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఫెంగల్ తుఫాను వల్ల అనుకున్నతం వర్షం కురువలేదు. కానీ చలి,గాలులు మాత్రం జనాన్ని భయభ్రాంతుల్ని చేసాయి. ఇంటి నుంచి బయటకు రాకుండా చేసాయి. మూడు రోజుల నుంచి ముసార పట్టుకుంది. మూడు రోజుల కలిపి 120 మి.మీల వర్షపాతం నమోదైంది. ఆదివారం ఉదయం నుంచి మంచులాంటి వాన కురుస్తుంది. కంటికి కనబడకుండా వర్షం కురుస్తుంది. దాంతో రాకపోకలకు అంతరాయం కల్గుతుంది. సాయంత్రం నాలుగుగంటలకే పొద్దుపోయినట్లు వాతావారణం మారింది. ఫెంగల్ తుఫానుతో రోడ్లు ధ్వంసమయ్యాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎపిసీడ్స్ కూడలి వద్ద బిజెపి నాయకుడు ఏర్పాటు చేసిన ఐదు బోర్డుల్లో రెండు బోర్డులు నేలకొరిగాయి. అయితే నెల్లూరు,విజయవాడవైపువెళ్ళు బస్సుల కోసం ప్రయాణీకులు వేచి ఉంటారు. ఒక వేళ జనం ఉన్న సమయంలో బోర్డులు నేలకొరిగి ఉంటే పరిస్థితి ఏమిటి? అనేది



చర్చనీయాంశంగా మారింది. కాగా వర్షాలు,గాలి తాకిడికి బియస్ఎన్ఎల్ సెల్ టవర్ నేలకొరిగింది. అయితే నిర్మానుష్య ప్రాంతంలో ఏర్పాటు చేసారు కాబట్టి ఎలాంటి నష్టం జరగలేదు.

**ప్రాజెక్టులను పరిశీలించిన ఎస్ఇ:** తిరుపతి జిల్లాలో ఫెంగల్ తుఫాన్‌తో సాగునీటి ప్రాజెక్టుల

## గడ గడ లాడిస్తున్న చలి

పొంగిపొర్లాయని ఎస్ఇ మదనగోపాల్ వివరించారు. శ్రీకాళహస్తి పట్టణం గుండా పారే స్వర్ణముఖి నది నుంచి 11275.55 క్యూసెక్కుల నీరు సముద్రం పాలౌతుంది.కాగా ఆరణియార్‌కు సంబంధించిన నాలుగు గేట్లు తెరచినారు.ఎఫ్ఆర్ లెవల్ 281 అడుగులు కాగా ఆదివారం ఉదయం 276.8 అడుగుల నీరు చేరింది.ఇన్‌ఫ్లో 4050 క్యూసెక్కులుండగా గేట్లు తెరచి నీటిని వదలిపెట్టారు.అలాగే మల్లిమడుగు రిజర్వాయర్ 366 అడుగులు కాగా రిజర్వాయర్ నిండటంతో 4250క్యూసెక్కుల నీటిని స్వర్ణముఖికి వదలిపెట్టినట్లుఎస్ఇ మదనగోపాల్ వివరించారు.కాగా కాళంగి రిజర్వాయర్ నుంచి నీటిని నాలుగుగేట్లు ద్వారా విడుదల చేసారు. అయితే తొండమనాడు చెరువు కలుజు పారుతుంది. దీని ద్వారా సుమారు ఏడు పెద్ద చెరువులకు నీరు చేరుతుంది.

## ఎడతెరపి జడివానతో అతలాకుతలం

–నీట మునిగిన పంట పొలాలు

–స్తంభించిన జనజీవనం



చౌడేపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఫెంగస్ తుఫాన్ ప్రభావంతో ఎడతెరపి లేకుండా జడివాన కురుస్తోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రధాన పంట అయిన వరి, పలు వాణిజ్య పంటలు నీట మునిగాయి. జనజీవనం స్తంభించి పట్టణం, పల్లెసీమలు నిర్మానుషంగా కనిపించాయి. ఫెంగస్ తుఫాను కారణంగా మండలంలోని పలు చోట్ల వరిపంట నీట మునిగింది. ఆమినిగుంట, దిగువపల్లి, కాగతి, కాటిపేరి, దుర్గసముద్రం, ఎ.కొత్తకోట, చారాల, పెద్దకొండామర్రి, పరికిదొన, గడ్డంవారిపల్లి తదితర పంచాయతీ గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాలు నీట మునిగి అపార నష్టాన్ని మిగిల్చాయి. వరిపంటలన్నీ కోతదశలో వుండి చేతికందే సమయంలో తుఫాన్ తమ కొంప ముంచిందని రైతులు వాపోతున్నారు. వ్యవసాయం జూదంలా మారిన ప్రస్తుత సమయంలో రుణాలు చేసి పంటలు చేశామనీ, వరిపంట దిగుబడి ఆశాజనికంగా వుందని సంతోషించే సమయంలో ఫెంగస్ తుఫానుతో తమ ఆశలన్నీ అడియాశలయ్యాయని వారన్నారు. రెండు రోజులుగా రాత్రింబవళ్ళు ఎడతెరపి లేకుండా నిలకడా వర్షం కురుస్తున్నందున దినసరి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈదురు గాలులకు చలి విజృంభిస్తుండటంతో వృద్ధులు, పిల్లలు ఇళ్ళకే పరిమితమయి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పలు గ్రామాల్లో ఇళ్ళ మద్యనే చింతచెట్లు కూలేందుకు సిద్ధంగా వున్నాయి. వాటిని తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని ఫెంగస్ తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బాధితులు, ప్రజలు కోరుతున్నారు.

## పంట పొలాలను సందర్శించిన తెదేపా నాయకులు

.తొట్టంబేడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ఫెంగల్ తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతుల పంట పొలాలను శనివారం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండల రైతులు పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లడం వల్ల వ్యవసాయ పంటలు నీట మునిగాయన్నారు. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా కౌలు రైతులు అందరు నష్టపోయే ప్రమాదం ఉందని ఎంఎల్ఏ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా తెలుగుగంగ కాలువ కింద పక్కన ఉన్నటువంటి రైతులు వేసినటువంటి నారుమడులు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మండలంలో పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు రైతులతో మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూస్తామని తెలిపారు. గ్రామాల్లో పూరిగుడిసెలు కూడా కూలడంతో వాటన్నింటిని కూడా సచివాలయ సిబ్బంది, రెవెన్యూ మండల అధికారులతో నివేదికలు రూపొందించి న్యాయం చేస్తామని లబ్దిదారులకు భరోసా కల్పించారు. మురళీనాయుడుతో పాటు పలువురు రైతులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

తొట్టంబేడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త




బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆడబిడ్డలు మంచిగా చదువుకోవాలని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్‌నాయక్ అన్నారు. తిరుపతి జిల్లా పట్టణంలోని కొత్తపేటలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో బాల్యవివాహాల నిర్మూలన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా జడ్జి శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ న్యాయవాదులు, పట్టణ పోలీసు అధికారులు, పారాలీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొనగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో మంచి చదువులు చదువుకోవాలని ముఖ్యంగా పోన్లుకు అలవాటు పడకూడదని తెలిపారు. అలాగే రాష్ట్రంలో బాల్య వివాహాల కట్టడికి చట్టం మరింత కఠిన చర్యలు చేపట్టింది. గతంలో పోలీస్తే రాష్ట్రంలో అనేక అవగాహన కార్యక్రమాల వల్ల బాల్యవివాహాలు తగ్గుముఖం పట్టాయని వివాహానికి 18ఏళ్ళ అమ్మాయికి, 21వ సంవత్సరాలు అబ్బాయికి ఉండాలని తెలిపారు. దీనికన్నా తక్కువ వయస్సు ఉంటే చట్ట పరిధిలో చర్యలుతీసుకుంటామన్నారు. అనంతరం మహిళా మరియు విద్యార్థుల చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే న్యాయపరమైన సమస్యలుంటే 15100 నంబర్‌కు పోన్‌చేసి తెలియజేయాలన్నారు.

## దళారులు లేరు... నేరుగా నన్ను కలవచ్చు..

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

రేణిగుంట డిసెంబర్ 1 ప్రభాతవార్త

దళారులు ఎవరూ లేరు సమస్యల పరిష్కారం కోసం నేరుగా కలవచ్చని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హామీ ఇచ్చినట్లు జనసేన నాయకులు రేణిగుంట మేజర్ పంచాయతీ ఐదవ వార్డ్ మెంబర్ మహబూబ్ బాషా అన్నారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ వెళుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని ఐదో వార్డ్ మెంబర్ జనసేన నాయకులు మహబూబ్ బాషా విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్డీఏ కూటమి లో భాగస్వామ్యమైన జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వార్డు మెంబర్లకు అధికారులు, టిడిపి నేతలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ప్రభుత్వ కార్యక్రమాలు అభివృద్ధికి సంబంధించిన పనులకు ఆహ్వానాలు అందడం లేదని మహబూబ్ బాషా ఎమ్మెల్యే కు తెలిపామన్నారు. నిధుల కేటాయింపు విషయంలో అలసత్వం వహిస్తున్నారు. తమ ప్రజాప్రతినిధి అయినా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలవాలంటే దళారుల ద్వారా వెళ్లాలని ప్రచారం జరుగుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఎన్డీఏ కూటమిలోని పార్టీలన్నీ పరిపాలనలో భాగస్వామ్యులని,తనను కలవడానికి దళారుల ప్రమేయం లేదని, ఎవరైనా నేరుగా వచ్చి కలవచ్చని, నిధులు వార్డు సభ్యులందరికీ ఇవ్వాలని ఎమ్మెల్యే తెలిపినట్లు మెహబూబ్ భాష అన్నారు.

## 4న హుండీ లెక్కింపు:

శ్రీకాళహస్తి,డిసెంబర్ 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను ఈ నెల 4న లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి వివరించారు. హుండీలను ఉదయం 7గంటల నుంచే ప్రారంభమౌతుందని దేవాదాయశాఖ నియమ నిబంధనలను అనుసరించి ఉద్యోగులు హుండీల లెక్కింపుల్లో పాల్గొనాలని ఇఒ కోరారు.

## అవగాహనతోనే ఎయిడ్స్‌కు కట్టడి




శ్రీకాళహస్తి,డిసెంబర్ 1 ప్రభాతవార్త

సమాజంలో ఎంతో కాలం పట్టిపీడించిన ఎయిడ్స్ కట్టడి అవగాహనతోనే సాధ్యం అని స్టెప్స్ నిర్వాహకులు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీలమ్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వారు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ఏ వ్యాధికి కూడా మందులేదు అనే అంశం లేదన్నారు. ఎంతటి ప్రమాదకరమైన రోగానికి అయినా మందులు,వైద్యం కనిపెడుతున్నారని సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేస్తుందన్నారు. హెచ్ఐవి సోకిన మహిళ గర్భవతి అయితే బిడ్డను రక్షించుటకు అవకాశం ఉందన్నారు. ఇందుకు ప్రత్యేక వైద్యం మందులున్నాయన్నారు.గత పాతికేళ్ళుగా స్టెప్స్ స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి ఎయిడ్స్ గ్రస్తులను చైతన్యవంతుల్ని చేస్తున్నారు. ఆదివారం 25 మంది ఎయిడ్స్ గ్రస్తులను ఎంపిక చేసి ఇంటికి సరిపడ్డ నిత్యావసర సరకులను,న్యూట్రిషన్ పౌడర్,దుప్పట్లు పంపిణి చేసారు.ఈ కార్యక్రమాల్లో ఐసిటిసి కౌన్సిలర్ భారతి, ప్రాజెక్టు మేనేజర్ భాస్కర్, హరీష్, దేవేంద్ర, సురేష్,సునీత, కళావతి,పీర్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## లాంకోలో ప్రమాదం: యువకుడు మృతి

శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద ఉన్న శ్రీకాళహస్తి పైప్స్ కంపెనీలో ఆదివారం జరిగిన ఓ ప్రమాద సంఘటనలో గాయపడిన కార్మీకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అని సిఐ రవినాయక్ ఆదివారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పైప్స్‌లో జార్ఖండ్‌కు చెందిన జడ్జ్ కుమార్ (25) కొంత కాలంగా ఇక్కడ క్యాజువల్ కార్మికుడుగా పని చేస్తున్నారు. ఆదివారం కూడా సెకండ్ ఫ్లోర్‌లో పని చేస్తూ ప్రమాదవశాత్తు జారి పడినట్లు ఫిర్యాదు అందిందన్నారు. ఆతన్ని వెంటనే లాంకోలోని ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స జరిపి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారని తెలిపారు.

## యువకుడి దారుణ హత్య

శ్రీకాళహస్తి రూరల్,డిసెంబర్ 1 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం పెద్దమిట్ట కండ్రిగ ఓటి గుంట కాలనీలో ఇద్దరు యువకుల మధ్య మనస్పర్థలు,పాత కక్షలు పురివిప్పాయి.దాంతో ఇరువురు ఘర్షణ పడటంతో కత్తితో దాడి చేయటంతో మృతి చెందారు. సంఘటనకు సంబంధించిన వివరాలు రూరల్ సిఐ రవినాయక్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని కె.వెంకటాపురంకు చెందిన గుండుగారి రవి(30),ఓటిగుంటకు చెందిన ఆర్ముగం(38) ఇద్దరు స్నేహితులు ఇద్దరు బేల్‌దార పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు.శనివారం రాత్రి ఇద్దరు ఘర్షణ పడినట్లు సమాచారం.దాంతో ఆర్ముగం రవిని కత్తితో గొంతు,మెడ,తలపై నరికినట్లు సమాచారం దాంతో రవి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కత్తితో దాడి చేసిన ఆర్ముగం పోలీసు స్టేషన్‌కు వెళ్ళి లొంగిపోయినట్లు సమాచారం.ఈ ఆర్ముగం రవిపై దాడికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేవీబీ పురం మండలంలో ఫెంగల్‌తుఫాను

కేవీబీ పురం, డిసెంబరు 1 ప్రభాతవార్త: ఫెంగల్ తుఫాను ప్రభావంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఫెంగల్ తుఫాను ప్రభావం వల్ల మండలంలో జన జీవనం స్తంభించింది. ఆదివారం ఉదయం నుంచి గాలివానతో మండల ప్రజలు అల్లాడిపోయారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. అలాగే రాజులకండ్రిగ నుంచి పూడి కాసులో రోడ్డు కొట్టుకుపోయింది.

# తిరుపతి డివిజన్

## ఆలయాల్లో ఘనంగా అమావాస్య పూజలు

నారాయణవనం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :



మండలంలోని వెంకటకృష్ణాపాలెం పంచాయతీ పరిధి నాగిలేరు శింగిరికోనలో ప్రసిద్ధి చెందిన శ్రీదేవి,భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శని,ఆదివారం అమావాస్య పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుద్ధి, నిత్యకైంకర్య పూజా కార్యక్రమాలను నిర్వహించిన తర్వాత అభిషేకం చేసారు. మధ్యాహ్నం భక్తులకు ఉచితంగా అన్నదానం చేసారు. అలాగే నారాయణవనంలో అవదూతగా వెలసిన తాతాసొరకాయులస్వామి ఆలయంలోను అమావాస్య పూజలను ఘనంగా జరిపారు. స్వామివారికి అభిషేకం చేసిన తర్వాత పుష్పాలతో సుమనోహరంగా అలంకరించారు. మధ్యాహ్నం వందలాది మంది భక్తులకు అన్నదాన ం నిర్వహించారు.

## పెంగల్ తుఫాన్‌తో చెరువులు, ప్రాజెక్టులకు జలకళ

నారాయణవనం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :



పెంగల్ తుఫాన్‌తో గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని తిరువట్యం చెరువు ప్రాజెక్టు, నక్కలచెరువు, కోమాలచెరువు, పాలమంగళంలోని అయ్యవారికండ్రిగ చెరువు, భీమునిచెరువు, కల్యాణపురం, ఎరికంబట్టు చెరువు, తుంబూరు చెరువులకు నీటి కళ వచ్చింది. ప్రస్తుతం కురిసిన వర్షంతో నిండిన చెరువుల క్రింద భూములు కలిగిన రైతులు పంటసాగు చేయడానికి ఉత్సహం చూపుతున్నారు. అలాగే ఎరికంబట్టు, భీమునిచెరువు, వెత్తలతడుకు, కొండలచెరువులకు జలకళ వచ్చింది. అరుణానది కూడా ప్రవహిస్తున్నది. దీంతో కాజ్‌వేలపై వరద ప్రవాహంతో రాకపోకలు ఆగిపోయింది. ఎక్కడ గ్రామానికి చెందిన ప్రజలు అక్కడే అన్న చందగా మారింది.

## ఘంటసాలపై హద్దులు లేని అభిమానం

వర్షంలోనూ విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు



తిరుపతి(రవాణ),డిసెంబర్ 1 ప్రభాతవార్త:

సహజంగా మహనీయుల వర్ధంతికో, జయంతికో ఏడాదికోరోజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం పరిపాటి. అయితే అమరగాయకుడు తెలుగువారి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఘంటసాల అభిమానులు ఇందుకు భిన్నంగా ప్రతినెలా 1న ఘంటసాలను స్మరించుకుంటూ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలలు వేయడం నివాళులర్పించడం తూచ తప్పకుండా చేస్తున్నారు. ఘంటసాల ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. నెలమొదటిన తిరుపతిలోని ఆయన విగ్రహానికి ఆదివారం ఉదయం రాయలసీమ రంగస్థలి కళాకారులు పాలాభిషేకం చేసి, విశేష పుష్పాంజలి ఘటించారు. ఘంటసాల తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడని కొనియాడుతూ నగరంలోని భవానీనగర్‌కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు కెఎన్ రాజా, అక్కిపల్లి మునికృష్ణయ్యయాదవ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, కస్పాపద్మనాభం, ఉపాధ్యాయుడు తిరుమలయ్య,శాంబోలు హరినాథ్, ఆదిస్వామి తదితరులు పుష్పాంజలి ఘటించారు. అభిమాని చంద్రరెడ్డిని ఘనంగా సన్మానించారు.

## తిరుపతిలో హిందూవుల ర్యాలీ

తిరుపతి(రవాణ),డిసెంబర్ 1ప్రభాతవార్త:



హిందూ ఆలయాల్లో పవిత్రతను కాపాడుకోవడానికి సనాతన భోర్డును ఏర్పాటుచేయాలని, హిందూ దేవాలయాల పరిరక్షణ ప్రతి హిందువుపై ఉందని బిజెపినేత, శ్రీవారిభక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం తిరుపతిలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెలగపూడి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో బాలాజీకాలనీలోని జ్యోతిరావుపూలే విగ్రహం నుండి పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వరకు హిందూ సనాతన ధర్మాన్ని రక్షించాలంటూ ర్యాలీ చేపట్టారు.

## దేవరాజులరెడ్డి సేవలు శ్లాఘనీయం

–శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా కొనసాగించాలి

–ఎంపిపి యశోధ, డివైఇవోలు బాలాజీ, ప్రభాకర్



తిరుపతిరూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఉపాధ్యాయుడుగా ఎందరో విద్యార్థులకు విద్యబోధన చేయడంతో పాటు ప్రధాన ఉపాధ్యాయుడుగా, మండల విద్యాధికారిగా విశిష్ట సేవలు అందించిన బి.దేవరాజులరెడ్డి సేవలు శ్లాఘనీయని తిరుపతిరూరల్ మండలాధ్యరాలు వేముల యశోధ, డివైఇవోలు బాలాజీ, ప్రభాకర్‌లు అన్నారు. ఆదివారం దేవరాజులరెడ్డి పదవీవిరమణ సభను ఎంపిడిఓ సమావేశ మందిరములో నిర్వహించారు. దేవరాజులరెడ్డి విద్యా రంగంలో సేవలు గురించి సహచర ఎంఇఓలు, ప్రధాన ఉపాధ్యాయులు వివరించారు. ఎంతో నిబద్ధత, నిజాయితీగా, నిస్వార్థంతో విద్యా రంగంలో సేవలు అందించారని, భావి తరాలవారికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేవరాజులరెడ్డి శేష జీవితం ప్రశాంతంగా ఆనందంగా, ఆరోగ్యం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నమ్మ, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఎటిఎం సెంటర్ పనిచేయడం లేదు

పాకాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త




పాకాల మండలంలోని పాకాల కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా ఏ టీ ఎం చాలాకాలంగా పనిచేయడం లేదు అని ఖాతాదారుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఏటీఎం కార్డుకు ముక్కు పిండి చార్జీలు వసూలు చేసే బ్యాంకులు ప్రజలకు సేవలు అందించే విషయంలో మాత్రం ఇంకా వెనకపడే ఉన్నారు. ఇదేంటి అని బ్యాంకు సిబ్బందిని ఖాతాదారులు ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని అంటున్నారు. తాము ఇతర ఏటీఎం సెంటర్లపై ఆధారపడడం వలన తమకు ఆదనపు భారం పడుతుందని ఈ పద్ధతిని బ్యాంకు వారు మార్చుకొని ఏటీఎం మిషన్ ఎల్లప్పుడూ పనిచేసే విధంగా చూడాలని ఈ పరిస్థితిపై బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి స్థానికంగా అదనంగా ఇంకో ఏ టీ ఎం కేంద్రన్నీ ఏర్పాటు చేసి మెరుగైన సేవలు అందించవలసినదిగా ఖాతాదారులు మరియు ఏ పి నారా యువత శక్తి ప్రసిడెంట్ మచ్చా దొరస్వామి నాయుడు కోరుతున్నారు.

## లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



వరదయ్యపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

రెవిన్యూ అధికారుల విన్నపం మేరకు లోక ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజి వెంటనే స్పందించి పెంగల్ తుఫాన్ ప్రభావంతో ఇబ్బంది పడుతున్న తుఫాన్ బాధితులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం అనిల్‌పురం గిరిజన కాలనీ బి జి ఆర్‌కాలనీ వాసులకు రెక్కాడితే గాని డొక్కాడని దారిద్ర రేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలు ప్రతిరోజు పనికి పోతే గాని కడుపు నిండని పరిస్థితి. అలాంటిది తుపాను ప్రభావంతో గత మూడు రోజులుగా సరిగా పనులు లేక కూలీలకు పోలేక కడుపు కోతతో అల్లాడుతున్న అనిల్ పురం బి జి ఆర్ కాలనీ వాసులకు వరదయ్యపాలెం మండలం లోకా ఫౌండేషన్ ముందుకు వచ్చి భోజన సదుపాయం కల్పించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మృతురాలికి నివాళులు

తొట్టంబేడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని శివనాథపాళెం పంచాయతీ మాజీ సర్పంచ్ ఓసూరయ్య సతీమణి మృతిచెందడంతో ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తాముున్నా మంటూ భరోసా ఇచ్చారు. కుటుంబానికి ఏవైనా ఆర్థిక సాయం కావాల్సి వచ్చినా తెలియజేయాలన్నారు.

## నీట మునిగిన వరి పంటలు

బుచ్చినాయుడు కండ్రిగ, డిసెంబరు 1

ప్రభాతవార్త: తుఫాను ప్రభావంతో శుక్రవారం నుంచి కురుస్తున్న ఎడ తెరపి లేని వర్షం వలన నీటి ప్రవాహం పెరిగి వరిపంట పొలాలు నీట మునిగి కుళ్లిపోయే దశకు చేరుకున్నాయి. వరుస తుఫాన్లతో మండలంలో వ్యవసాయ సాగు కష్ట సాధ్యంగా మారింది. ఆరు కాలం కష్టపడి చేసే రైతన్నకు ప్రభుత్వం అందించేది ఏమీ లేదు. వ్యవసాయ సాగు పెట్టుబడులు పెరిగిపోయి కష్ట సాధ్యంగా మారింది. భూమిని నమ్ముకున్న రైతు కొన్న రైతు మాత్రం. వ్యవసాయం వదులుకోలేక పెట్టుబడులు ఎంతైనా సరే అప్పుల బారిన పడి వ్యవసాయసాగు చేస్తున్నారు. తుఫానులు ప్రకృతి వైపరీత్యాలు తెగుళ్ళ అని తట్టుకుని వ్యవసాయ సాగు చేస్తే రైతుకు మిగిలేది అఖరికి అప్పు మాత్రమే. తూతూ మంత్రంగా వ్యవసాయ శాఖ ద్వారా కొన్ని సబ్సిడీ పథకాలు మాత్రమే అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. తుఫాను ప్రభావంతో ఇల్లు నీటమునిగి ప్రజలు ఇబ్బందులకు గురైతే రాజకీయ నాయకులు ఆహార సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందిస్తారు. కానీ రైతన్నకు మాత్రం సర్వేలు పేరుతో కాలయాపన చేస్తూ ఎటువంటి ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు రారు. ఇకనైనా పాలకులు రైతన్న కష్టం దృష్టి సారించి, వ్యవసాయ సాగులో రైతుకు జరిగే ప్రతి నష్టాన్ని ప్రభుత్వం తనవంతు ఆర్థిక సహాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## మరవలు పోతున్న చెరువులు

వడమాలపేట, డిసెంబరు 1 ప్రభాతవార్త:

ఫెంగల్ తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా మండలంలో ఎడ తెరపి లేకుండా వర్షం కురుస్తుండడంతో 18 చెరువులు నిండి మరవలు పోతున్నాయి. మండలంలో ఆదివారం సాయంత్రంకు 255 మి.మీ వర్షపాతం నమోదైంది. చెరువులు నిండి మరవలు పోతుండడంతో పలు మార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వడమాలపేట నుంచి తిరుమండ్యం మార్గంలో వడమాల వద్ద కాలువ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆదివారం ఉదయం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. ఓబీఆర్ కండ్రిగ పెద్ద చెరువు, వడమాల అత్తిగుంట చెరువు కలుజు నీళ్ల ఈ కాల్వలో ఉధృతంగా ప్రవహిస్తాయి. దీంతో ఓబీఆర్ కండ్రిగ, పాపరాజు కండ్రిగ, గొల్లకండ్రిగ, వేమాపురం గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని కల్లూరు గ్రామం వద్ద అత్తూరు చెరువు కలుజు నీళ్ల ఉధృతి కారణంగా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు కాలువకు ఇరువైపులా ముళ్ళ కంపను అడ్డంగా వేశారు. దీంతో ఆ మార్గంలో శనివారంసాయంత్రం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి.

## ఫెంగల్ తుఫానుతో అపార నష్టం



విజయపురం, డిసెంబరు 1 ప్రభాతవార్త:

ఫెంగల్ తుఫాను ప్రభావంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆదివారం ఈదురు గాలులు తీవ్రత తగ్గినప్పటికి తరచూ వర్షం వస్తూ పోతుండడంతో జన జీవనం పూర్తిగా స్తంభించింది. చిత్తూరు–తచ్చూరు హైవే పనుల్లో భాగంగా కళియంబాకం చెల్లాతమ్మ ఆలయ సమీపంలో గ్రామానికి వెళ్లడానికి హైవే కింది భాగంలో రోడ్డు ఏర్పాటు చేశారు. వర్షపునీరు వెళ్ళడానికి సరైన మార్గం లేకపోవడంతో వామన చోదకులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. నడిచి వెళ్ళడానికి సైతం కుదరక ఇంటికే పరిమితమయ్యారని వాపోయారు. మండలంలోని వేరుశనగ, వరి పంటలు నీట మునిగిపోయాయి.మండలంలోని ఎన్ఎన్ కండ్రిగ–ఇళ్ళత్తూరు మార్గ మధ్యమంలో వరద ఉధృతి నీరు ఎక్కువ కావడం వలన రోడ్డు ప్రయాణించడం కూడా ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు తెలిపారు. వరద ఉధృత ఎక్కువగా ఉందని లో తట్టు ప్రాంత వాసులు సురక్షిత ప్రాంతాలకు రావాలని తహసీల్దార్ కిరణ్ సూచనలు ఇచ్చారు. చెరువుల్లో లీకేజీలు, గ్రామాల్లో వరద నీరు ప్రవేశించడం వంటి ప్రమాదాలు జరిగినప్పుడు కంట్రోల్ రూం నెంబరు 99666689946కు సమాచారం అందించాలని కోరారు.

## న ఉధృతంగా పారుతున్న వంకలు, వాగులు

పుత్తూరురూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త:

ఫెంగల్ తుఫాను కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడ తెరపి లేని వర్షంతో పుత్తూరు మండల గ్రామీణ ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలంలోని సిరుగురాజుపాళెం పంచాయతీ పొట్టి గుట్టలు గ్రామ సమీపంలో అండర్ బ్రిడ్జిలో నీరు నిలిచిపోవడంతో దిగువగూళూరు, ఎగువళూరు గ్రామాలకు రాకపోకలు బంద్‌అయ్యాయి. చెట్టు కొమ్మలు విరిగిపోవడంతో పాటు పలు ప్రాంతాల్లో చెట్లు కూలి పోయాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అలాగే మండలంలోని వేణుగోపాలపురం మార్గంలోని పైడిపల్లి వద్ద ఉన్న వాగు తీవ్ర రూపం దాల్చి నీటి ప్రవాహం అధికం కావడంతో అవతలి వైపు ఉన్న వేణుగోపాలపురం, నేసనూరు, పైడిపల్లి గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో తమ గ్రామాలకు చేరుకునేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

# గూడూరు డివిజన్

## కన్నులపండువగా శివయ్యకు కలశాభిషేకం



సూళ్లూరుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త
సూళ్లూరుపేటలోని శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం చివరి రోజును పురస్కరించుకొని శ్రీనాగేశ్వరస్వామికి 108 కలశాలతో కలశ పూజ కన్నుల పండువగా ఆదివారం నిర్వహించారు. దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు పెల్లేటి సునీల్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 108 కలశాల్లో పవిత్ర జలాలను నింపి వాటిని మహిళలు తమ శిరస్సులపై ఉంచుకొని ప్రదర్శనగా దేవస్థానానికి చేరుకున్నారు. వాటిలో జలాన్ని స్వామివారికి అభిషేకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## నేడు కలెక్టర్‌చే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

సూళ్లూరుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త
సూళ్లూరుపేటలోని సత్యసాయి కల్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఎస్‌వి నరసింహారావు, కమిషనర్ చిన్నయ్య ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు, స్థానికంగా ఉన్న వివిధ శాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమానికి తరలివచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో స్వయంగా కలెక్టర్‌కు అందజేయాలని వారు కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వర్షాలతో దారుణంగా తయారైన కోట రోడ్లు



కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడురోజులు పాటు వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో కోట రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా తయారయింది. కోట నుంచి క్రాస్‌రోడ్డు వరకు అడుగడుగునా గుంటలు ఏర్పడటంతో వాహనచోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్లపై వెళ్లాలంటే వాహనచోదకులకు ఇబ్బందికరంగా తయారయింది. ఎక్కడ గుంట ఉందో ఎక్కడ మిట్ట ఉందో తెలియని పరిస్థితి ఉంది. ఇకనైనా ఆర్‌అండ్‌బి అధికారులు ఈ రోడ్లను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వర్షం తగ్గినా వరద తగ్గలేదు



తడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త
అల్పపీడనం ప్రభావంతో గత మూడురోజులుగా కురిసిన భారీ వర్షాలు ఆదివారం సాయంత్రానికి కొంత తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికీ వరద ఏమాత్రం తగ్గలేదు. తడ మండలంలో కాళంగి నది, పాముల కాలువ, కరిపేటి కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా పాముల కాలువ గట్లు తన్నుకుని పంట పొలాల మీద ప్రవహించడంతో పలు గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీనికితోడు కాళంగి లాకులు ఎత్తివేయడంతో వరద దిగువ ప్రాంతం వైపు మళ్లింది. ఫెంగల్ తుపాను తడ ప్రాంతాన్ని ఈ సారి అతలాకుతలం చేసింది. జిల్లాలోనే ఎక్కువ వర్షపాతం కురిసి తీరప్రాంత గ్రామాలను ముంచెత్తింది. దీనికితోడు చెన్నైకి రాకపోకలు తగ్గిపోయాయి. ఇటు ఆంధ్రా, అటు తమిళనాడు రాష్ట్రాల ప్రభుత్వ బస్సులను నిలిపేశారు. మండల పరిధిలో లోతట్టు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తడంతో పలు గ్రామాలకు సచివాలయ సిబ్బంది వెళ్లి పరిస్థితిని అంచనా వేస్తున్నారు.

# తుఫాన్ ప్రభావంతో జలదిగ్బంధానికి గురైన రోడ్లు

## స్తంభించిన రాకపోకలు.

దొరవారిసత్రం డిసెంబర్ 01 ప్రభాతవార్త:
తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలో శనివారం తెల్లవారజామునుండి ఎడతరపుగా కురుస్తున్న భారీ వర్షం కారనంగా పొంగిన వాగులు,వంకలు.భారీ వర్షాల కారణంగా మండల తాసిల్దారు,యంపిడిఓ,యస్.ఐ.అజయ్ కుమార్ పర్యవేక్షనలో మండల కేంద్రంలో కంట్రోలు రూము ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాలలో వర్షం ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. మండలంలో కురిసిన భారీ వర్షాలకు కాలంగినది పొంగిపారడంతో లోతట్టుప్రాంతాలైన పూలతోట,కట్టువపల్లి,తనియాలి,వెదురుపట్టు,మీజూరు గ్రామాలకు రహదారులలో వంతెనల వద్ద వర్షపునీరు పొంగిపారడంతో జలదిగ్బంధానికి గురైనరోడ్లు. అప్రమత్తమైన తాసిల్దారు శైలకుమారి,యస్.ఐ.అజయ్ కుమార్ తమ బృందంతో వెళ్ళి పరిశీలించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా రాకపోకలను నిలిపివేశారు.శనివారం రాత్రి నుండి ప్రమాదకరమైన వంతెనలు,రోడ్ల వద్ద పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు.ఆదివారం సాయంత్రం మండల తాసిల్దార్ శైలకుమారి,పోలీసు సిబ్బంది తనియాలి,వెదరుపట్టు గ్రామాలకు వెళ్ళు రహదారులు వద్ద



పొంగిపొర్లుతున్న వంతెనలరు పరిశీలించారు.వర్షం తగ్గినపటికి వరద ప్రవాహం తగ్గకపోవడంతో ప్రమాధకర వంతెనల వద్ద వరదప్రవాహం తగ్గెవరకు రాకపోకలను నిషేదిస్తున్నట్టు తెలిపారు.

## వట్రపాలెంలో ఎమ్మెల్యే విజయశ్రీ పర్యటన

సూళ్లూరుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త



తుపాను ప్రభావంతో వరద నీటిలో ఉన్న సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని వట్రపాలెం ప్రాంతాన్ని ఆదివారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వరద నీటిలో చిక్కుకుని ఉన్న ప్రాంతానికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. అవసరాన్ని బట్టి ప్రతి ఒక్కరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని ఆమె వట్రపాలెం వాసులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు వట్రపాలెంకు వరద ముప్పు నుంచి విముక్తి కల్పించాలని ఎమ్మెల్యేని కోరారు. ఇందుకు ఆమె స్పందిస్తూ దీనిపై సమగ్ర నివేదిక తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. అనంతరం ఆమె పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడి రోడ్లు, పారిశుధ్య పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్‌వి నరసింహారావు, కమిషనర్ చిన్నయ్య, టిడిపి నేతలు ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, మాధవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లో ఎత్తివేసి వైసిపి ప్రభుత్వం పేదల కడుపు కొట్టింది

### ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త
అన్న క్యాంటీన్ ఎత్తివేసి వైసిపి ప్రభుత్వం పేదల కడుపు కొట్టిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. అన్న క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్న క్యాంటీన్ అన్నిటిని ఎత్తి వేసిందని తెలిపారు. ఐదు రూపాయలకే మరల సీఎం చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ ప్రారంభించి భోజనాలు పెడుతున్నట్టు తెలిపారు. వేలాది మంది పేదలకు అన్నా క్యాంటీన్ ఆకలి తీరుస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప భక్తుల కోసం అన్నా క్యాంటీన్లో పేపర్ ప్లేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## చెరువు కట్టలు మరింత పటిష్టం



కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త
గత మూడురోజులుగా వర్షాలు కురిసిన నేపథ్యంలో ఆదివారం కోట తహశీల్దార్ కె.జయజయరావు, నీటిపారుదల శాఖ ఏఇ మునిరత్నం పలు గ్రామాల్లోని చెరువుల కట్టలను పరిశీలించారు. కొండుగుంట, వజ్జావారిపాలెం, చిట్టేడు, నెల్లూరుపల్లి కొత్తపాలెం, పుచ్చలపల్లి, చంద్రశేఖరపురం గ్రామాల్లోని చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జయజయరావు మాట్లాడుతూ మండలంలో 43 చెరువులు ఉన్నాయని తెలిపారు. అందులో 23 చెరువుల్లో పూర్తిస్థాయిలో నీరు చేరిందని, మరికొన్ని చెరువుల్లో 75 శాతం నీరు చేరిందన్నారు. ఎక్కడా చెరువు కట్టలు దెబ్బతినలేదన్నారు. ఈ వర్షాలు రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

## స్వర్ణముఖి నది రోడ్డుకి అడ్డుగా ఇసుక మూటలు



వాకాడు, డిసెంబర్ 1, ప్రభాతవార్త
స్వర్ణముఖి నది వంతెన మార్గమునకు రోడ్డుకి ఇరువైపులా అడ్డుగా ఇసుక మూటలు అధికారులు ప్రజలు వేశారు. పెంగల్ తుఫాను ప్రభావంతో నిరవధికంగా కురిసిన భారీ వర్షాలకు స్వర్ణముఖి నదిలో వరద నీరు ప్రవాహం ఉధృతం కావడంతో వాకాడు బ్యారేజ్ లు గేటులు ఆదివారం ఎత్తడంతో జలాలను విడుదల చేయడంతో బాలిరెడ్డిపాలెం స్వర్ణముఖి నది వంతెనలో లెవెల్ కాజు వే మీద సుమారు 5 అడుగుల పైనే వరద నీరు ప్రవహిస్తూ ఉండడంతో రెవెన్యూ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, పోలీసు శాఖ అధికారులతో కలిసి గంగన పాలెం దారి మార్గాన్ని ఇసుక మూటలు అడ్డుకట్టగా వేడయంతో పాటు, జేసిపి ద్వారా రోడ్డు ముందు మట్టి వేశారు. దీంతో గంగనపాలెం గ్రామంలోని వరద నీరు రాకుండా ఆపుదల చేయడంతో ప్రజలు ఊపిరి పిలుస్తున్నారు. డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు గుంటలో పడి వ్యక్తి మృతి



కోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త
కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని గోవిందపల్లి గ్రామం వద్ద ఓ గుంటలో పడి సిద్ధవరం గ్రామానికి చెందిన రాయపు సుధాకర్ (49) అనే వ్యక్తి మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ పవన్‌కుమార్ ఆదివారం సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎస్ఐ పవన్‌కుమార్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సిద్ధవరానికి చెందిన రాయపు సుధాకర్ శనివారం గేదెలను తోలుకొని ఇంటికి వచ్చాడు. ఒక గేదె కనపడకపోవడంతో ఆ గేదె కోసం గోవిందపల్లి పరిసర ప్రాంతాల్లో వెతికేందుకు వెళ్లాడు. అయితే పొద్దుపోయే వరకు అతను ఇంటికి రాకపోవడంతో భార్య, బంధువులు కలిసి శనివారం రాత్రంతా గాలించారు. అతని ఆచూకీ తెలియరాలేదు. ఆదివారం ఉదయం మద్యం షాపు వెనుకవైపు ఓ గుంటలో సుధాకర్ శవమై కనిపించాడు. ప్రమాదవశాత్తు గుంటలో పడిపోయి ఉంటాడని ఎస్ఐ తెలిపారు. అయితే మృతుడి కంటి భాగంపై రక్తం ఉందన్న విషయంపై, మాట్లాడుతూ గుంటలో చేపలు కొరకడం వల్లే ఇలా జరిగి ఉంటుందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త



గూడూరు ప్రగతి సేవా సంస్థ, ఇన్నర్ వీల్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలి సంయు క్తంగా అంతర్జాతీయ ఎయిడ్స్ డే సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు గూడూ రులో సిఆర్ రెడ్డి హాస్పిటల్‌లో పేద ప్రజలం దరూ దేవుళ్ళుగా భావిస్తున్న డాక్టర్ సి.ఆర్.రెడ్డి పేరు మీద డా. సిఆర్ రెడ్డి ఆరోగ్య సంజీవనిఅనే కార్యక్రమం ద్వారా పేద ప్రజలు డాక్టర్ దేవుళ్ళుగా పిలవబడే డా. జనార్ధన్ రెడ్డి డా. రోహిణిల సంపూర్ణ సహాయ సహకారాలతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం ఎయిడ్స్ వ్యాధి బాధితులు అయిన 30 మందికి ప్రతినెల పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థతో భాగస్వామ్యంగా ఎన్నో మహిళా మండలి కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకమని అన్నారు. ప్రగతి సేవా సంస్థ చేస్తున్న అనేక కార్యక్రమాలకు దాతలుగా వ్యవహరిస్తున్న డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణిలకు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ సంవత్సరంలో అన్ని రోజులు నిర్విరామంగా ప్రోగ్రాములు చేయడం ఆ సంస్థకు చాలా గర్వకారణమని వీరి సేవలు ముందు ఇదేవిధంగా కొనసాగేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు. డాక్టర్ రోహిణి మాట్లాడుతూ పెళ్లికి ముందు అమ్మాయికి, అబ్బాయికి హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని దానివలన అమాయకులు ఈ వ్యాధి బారినపడే ప్రమాదం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ తనుజ సెక్రటరీ అనిత, ఆంధ్ర మహిళ మండలి అధ్యక్షులు డాక్టర్ రోహిణి, సెక్రటరీ విష్ణునందన సభ్యులు శశికళ, ప్రగతి సేవ సంస్థ సెక్రటరీ బి.చంద్రశేఖర్ ట్రెజరర్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ




గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త
గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ఐసీటీసీ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ హెచ్.ఐ.వి ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు, లోక్ అదాలత్, సార్డ్స్, కామెల్ స్వచ్ఛంద సంస్థలతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం టవర్ క్లాక్ కూడలి వద్ద ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ పీవీ. విజయ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని, ఐసీటీసీ కేంద్రంలో ఈ పరీక్షలను ఉచితంగా నిర్వహించి, గొప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో అడ్వకెట్లు అరవ పార్వతయ్య, మహబూబ్ భాష,ల్యాబ్ టెక్నీషియన్ జయలక్ష్మి, డిఎస్ఆర్సి కౌన్సి లర్ రామాంజనేయులు, కామెల్, సార్డ్స్ ప్రతినిధులు సుహాసిని, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుంది

### - రైతులకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ భరోసా



తడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త
ఫెంగల్ తుపాను కారణంగా రైతులు, పల్లపు ప్రాంతాల ప్రజలు నష్టపోయారని, అయితే వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ భరోసా ఇచ్చారు. ఆదివారం ఆమె తడ మండలం కాదలూరులో పర్యటించారు. ఈ గ్రామంలో వరద నీళ్ల ముంచెత్తాయి. కొన్ని కాలనీలలోకి నీటి ప్రవాహం వచ్చింది. దీనికి స్పందించిన విజయశ్రీ ఆ గ్రామాల్లో పర్యటించి రైతులు, గ్రామీణులతో మాట్లాడారు. కాదలూరుకు వెళ్లే మార్గం నీళ్లతో నిండిపోవడంతో రాకపోకలు స్తంభించినట్లు తన దృష్టికి వచ్చిందని, అక్కడ కల్వర్టు ఎత్తుపెంచి కనీసం పది గ్రామాల ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. కాదలూరుతో పాటు కట్టవ, గోనిగుంట, వెండ్లూరుపాడు, మాంబట్టు, పొన్నపాడు తదితర గ్రామాల పంట పొలాలు వర్షం వల్ల దెబ్బతిన్నాయని, ప్రభుత్వం తరపున అధికారులు వచ్చి పంటనష్టం అంచనాలు వేస్తారని తెలిపారు. తడ మండలంలోని ప్రజలు అధైర్యపడవద్దని, రాత్రి మొత్తం అధికారులు అప్రమత్తంగానే ఉన్నారని భరోసా ఇచ్చారు. సచివాలయంలో ఉన్న సిబ్బందిని కూడా ప్రజలు సంప్రదించాలని తెలిపారు. కాళంగి డ్యామ్ ద్వారా 7 వేల క్యూసెక్కుల నీరు విడుదల కావడంతో ఈ ప్రాంతానికి వరద ఎక్కువగా వచ్చిందని, దీనికితోడు వర్షం ఆగకపోవడం వల్ల తుపాను కారణంగాను పలువురు నష్టపోయారని చెప్పారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపిడిఓ విజయకుమార్, తహశీల్దార్ శరత్, సర్పంచ్ రామ్మూర్తి, మాజీ సర్పంచులు చంద్రయ్య, విజయమ్మ, పలువురు టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పొలు లూథరన్ చర్చ్‌లో అడ్వెంటు వేడుకలు

గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త
గూడూరు పట్టణంలోని పొలు పేతురు లూథరన్ చర్చ్‌లో ఆదివారం మొదటి అడ్వెంటు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి, కార్యవర్గము సండే స్కూల్ పిల్లలచే హోప్ అనే అంశమును గూర్చి కంఠస్థ వాక్యములు, పాటలు పాడించారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ ఉపాధ్యాయులు, సంఘస్తులు పాల్గొన్నారు.

## పంబలేరు వాగు ప్రవాహానికి వాహనదారులకు దారి మళ్లింపు



గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త
గుడూరు రూరల్ పరిధిలోని ఆదిశంకర కాలేజ్ వద్ద ఏర్పాటైన పంబలేరు వాగు పెంగన్ తుఫాను కారణంగా మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పైనుంచి ఎక్కువ వరద ప్రవాహం ఉప్పొంగి ప్రవహించడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ సిబ్బందితో కలిసి రోడ్డుకి అడ్డంగా బార్కెట్లు ఏర్పాటు చేయడం జరిగింది. వరద ప్రవాహం తగ్గినంతవరకు వాహనదారులు ఎవరు ఈ రహదారిపై ప్రయాణించరాదని హెచ్చరిక చేయడం జరిగింది అదేవిధంగా ఇరువైపులా సిబ్బందిని ఏర్పాటు చేసారు.

## స్మశానంకు వెళ్లాలంటే ఏరు దాటాల్సిందే

### - ప్రభుత్వాలు మారిన మారని దళితుల తలరాతలు

యర్రావారిపాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:



యర్రావారిపాలెం మండలం ఉదయ మాణిక్యం గ్రామం పుట్టావాండ్లపల్లి దళితుల గోడు కళ్లారా చూడండి. పుట్టావాండ్లపల్లి దళితులు పొలాలకు వెళ్లాలన్న గానుగచింత టూ భాకరాపేట రోడ్డు లింకు రోడ్డుకు వెళ్లాలన్న ఈ గ్రామం ప్రక్కన ఉన్న గాజులేరు దాటాల్సిందే. వర్షాలు ప్రారంభం అయితే తలకోన కొండల్లో నుండి వచ్చే ఈ ఏరు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ హరిజనవాడ వారు ఎస్‌టి, బిసి, ఓసి కుటుంబాలు పొలాల వద్దకు పోవాలన్న కనీసం బహిర్భూమికి పోవాలన్న నరక యాతనే. ఈ ఏరు సుమారు 10 అడుగుల లోతు వరకు నీళ్లు పారుతుంది. వారాలు తరబడి చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ఈ సందర్భంగా ఆదివారంహరిజనవాడకు చెందిన చిన్నస్వామి అనారోగ్యంతో మరణిం చడంతో శ్మశానంకు తీసుకపోవాలంటే ఉధృతంగా ప్రవహిస్తున్న గాజులేరు దాటాల్సి వచ్చింది. స్వాతంత్ర సమరయోధులు కేంద్ర మంత్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి స్వగ్రామం. చాలా సంవత్సరాలు నుండి అనేక మార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతులు సమర్పించిన ఫలితం శూన్యం. చనిపోయిన వ్యక్తిని కడసారి చూపు చూసి పిడికెడు మట్టి వేద్దామన్న అవకాశం లేక కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపించారని గ్రామ నివాసి పాటూరు రెడ్డెప్ప, యువకులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక దృష్టి పెట్టి వంతెన నిర్మించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## కల్పవృక్ష వాహనంపై కోరిన కోర్కెలు తీర్చే అలివేలు మంగ



తిరుచానూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:
కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి అలివేలుమంగమ్మ కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం ఉదయం కల్పవృక్ష వాహనంపై రాజగోపాలస్వామివారి అలంకారంలో చంద్రకోలు, దండం ధరించి పద్మావతి అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. తిరువీధులో తులకరి చినుకుల నడుమ కల్పవృక్ష వాహనంలో అలివేలుమంగమ్మ భక్తులను అనుగ్రహించారు. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, చలపతి, ఏవియస్ఓ సతీష్ పాల్గొన్నారు.







## ఎడతెరపిలేని వర్షం-నీటమునిగిన పంటపొలాలు

### -ఫెంగాన్ తుఫానుతో కూలీలకు పనులు కరువు

తొట్టంబేడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త
ఫెంగాన్ తుఫాను ప్రభావంతో గతమూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి తొట్టంబేడు మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లుపై నీటిప్రవాహం కనపడుతూ పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఆదివారం తొట్టంబేడు మండలంలో నవంబర్ సాధారణ వర్షపాతం 291.8.3 మి.మీ ఇక ఆదివారం శ్రీకాళహస్తి 7.6 మి.మీ, తొట్టంబేడు మండలంలో 4.4 ఏర్పేడు 15.4మి.మీ. కెవిబిపురం 37.0 మి.మీ, బు రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో మునిగిపోవడంతో పాటు రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇక మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డుపైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. చిట్టత్తూరు చెరువు ప్రమాదస్థాయిలో ఉంది. ఇక బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరు కాళంగిఏరులో ఎక్కువ



కావడంతో పవనవారికండ్రిగ నుంచి శ్రీకాళహస్తికి వచ్చే బస్సు చిట్టత్తూరు వాగు వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో నిలచిపోయింది. దీంతో వర్షం కాస్తా తగ్గుముఖం పట్టాక ప్రవాహ ఉధృతి తగ్గడంతో ఈమార్గంలో ఉన్న వారు బిక్కుబిక్కుమంటూ ఇళ్ళు చేరుకున్నారు. ఇక కారాకొల్లు గ్రామానికి వెళ్ళే సమీపంలో ఉన్న వాగు పొంగడంతో దొంగలముదూరు, కారాకొల్లు గ్రామాలకు రాకపోకలు లేవు. ఇక చిట్టత్తూరు నుంచి రామలింగాపురంకు వెళ్లే మార్గం వర్షపు నీటితో కొట్టుకుపోవడంతో ఈమార్గంలో కూడా రాకపోకలు లేవు. రాత్రి వరకు నీటి ప్రవాహం ఉన్నా వాగుదాటేందుకు ఎవ్వరు ప్రయత్నించలేదు. ఇక మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ గణపతి ఎస్టీ కాలనీ వాసులకు, పొయ్య పంచాయతీ రామానాయుడు ఎస్టీకాలనీలో నివాసం ఉంటున్న వారికి అధికారులు భోజన సదుపాయాలు కల్పించారు. రోడ్లు బురద మయంగా మారడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు.